క్లుప్తంగా

క్రీడలతో స్నేహభావం పెంపొందుతుంది


కప్ ప్రదానం చేస్తున్న ప్రభుత్వ విప్ అడ్లూరి

ధర్మారం: క్రీడలతో శారీరక దారుఢ్యంతో పాటు స్నేహభావం పెంపొందుతుందని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అన్నారు. ధర్మారం మండలం నందిమేడారంలో నిర్వహిస్తున్న ఎమ్మెల్యే రైజింగ్ క్రికెట్ పోటీలు ఆదివారం పూర్తయ్యాయి. విజేతగా నిలిచిన మేడారం జట్టుకు లక్ష్మణ్‌కుమార్ కప్ అందించి అభినందించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహిస్తుందన్నారు. నియోజకవర్గంలో ఎక్కడ క్రీడాపోటీలు నిర్వహించినా తనవంతు సహకారం అందిస్తానన్నారు. మాజీ ఎంపీటీసీ కట్ట స్వామి, నాయకులు అరిగె లింగయ్య, చిప్ప మణిశర్మ, ఈదుల శ్రీనివాస్, సంతోష్ పాల్గొన్నారు.

ఆలయంలో కుంకుమ పూజలు


కుంకుమ పూజ, హోమంలో భక్తులు

కమాన్‌పూర్: మండలంలోని గుండారం గ్రామ పరిధి రాజాపూర్‌లో నూతనంగా నిర్మించిన శ్రీభక్త ఆంజనేయస్వామి ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో భాగంగా ఆదివారం కుంకుమ పూజ, హోమాలు నిర్వహించారు. భక్తులు పాల్గొని పూజలు చేశారు. అనంతరం భక్తులకు తిమ్మరాజు సంతోష్‌గిరిజ దంపతులు అన్నదానం చేశారు.

సాగునీటి సరఫరా పరిశీలన


పరిశీలిస్తున్న నాయకులు

కమాన్‌పూర్: మండలంలోని గుండారం రిజర్వాయర్‌కు డీ–83 కెనాల్ నుంచి విడుదల చేసిన సాగునీటిని ఆదివారం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వైనాల రాజు, గుండారం మాజీ సర్పంచ్ ఆకుల ఓదెలు పరిశీలించారు. గుండారం రిజర్వాయర్‌లో నీటి మట్టం తగ్గిపోయి పంటలకు సాగునీరు అందక రైతులు ఇబ్బందులు పడుతున్నారని మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్లగా డీ–83 కెనాల్ నుంచి సాగునీటిని విడుదల చేయగా వారు పరిశీలించారు.

అయ్యప్ప ఆలయంలో విషు పూజ


పూజలో పాల్గొన్న భక్తులు

యైటింక్లయిన్‌కాలనీ: రామగుండం కార్పొరేషన్ యైటింక్లయిన్‌కాలనీలోని శ్రీఅయ్యప్పస్వామి ఆలయంలో ఆదివారం విషు పూజ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. కేరళకు చెందిన బ్రహ్మశ్రీ నంబూద్రి గురుస్వామి సూచనల మేరకు ఆలయ ప్రధాన గురుస్వామి అద్దంకి సారంగచారి గురుస్వామి ఆధ్వర్యంలో ఉదయం 5గంటలకు స్వామివారిని కూరగాయలతో అలంకరించారు. అనంతరం ఆలయంలోని గణపతి స్వామి, నాగరాజు స్వామి, సుబ్రహ్మణ్యస్వామి, అమ్మవారి మూలవిరాట్‌లతో పాటు శ్రీఅయ్యప్ప స్వామి మూలవిరాట్‌కు పంచామృతాలతో అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి, సభ్యులు కండెం సురేశ్, విజేందర్‌రెడ్డి, ఈశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

'కొప్పుల ఈశ్వర్‌ను గెలిపించుకోవాలి'

మంథని: రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపల్లి ఎంపీ బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీలో ఉన్న కొప్పుల ఈశ్వర్‌ను గెలిపించుకోవాలని దళిత సంఘాల నాయకులు కోరారు. ఆదివారం మంథని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. పార్లమెంట్ ఏర్పడిన నాటి నుంచి ఒకే కుటుంబానికి చెందిన వ్యక్తులే పాలన చేస్తున్నారని, కేంద్రంలో పదవులు అనుభవించి ఈ ప్రాంతానికి చేసిన మేలు ఏమీ లేదన్నారు. రాష్ట్ర నాయకుడు బూడిద రాజయ్య, అంబేడ్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు మంథని లక్ష్మణ్, మాదిగ జేఏసీ జిల్లా అధ్యక్షుడు అక్కపాక సంపత్, నాయకులు వేల్పుల గట్టయ్య, ముత్యాల లింగయ్య, రాజు ఉన్నారు.


రామగుండం: అంతర్గాం జంక్షన్‌లో..


సుల్తానాబాద్: నివాళి అర్పిస్తున్న చైర్‌పర్సన్ లక్ష్మి


ఫర్టిలైజర్‌సిటీ: సీజీఎం ఎస్.కె.ఝా


గోదావరిఖనిటౌన్: నివాళి అర్పిస్తున్న నాయకులు


యైటింక్లయిన్‌కాలనీ: కాంగ్రెస్ నాయకులు


జ్యోతినగర్: నివాళి అర్పిస్తున్న డిప్యూటీ మేయర్


కమాన్‌పూర్‌లో..


కాల్వశ్రీరాంపూర్ తహసీల్దార్ కార్యాలయంలో..


రామగుండం: అంబేడ్కర్ విగ్రహం దగ్గర..

బీఆర్ అంబేడ్కర్‌కు నివాళి

సుల్తానాబాద్: మున్సిపల్ కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి మున్సిపల్ చైర్‌పర్సన్ లక్ష్మి నివాళి అర్పించారు.

జ్యోతినగర్: ఎన్టీపీసీ రామగుండం ఎఫ్‌సీఐ క్రాస్‌రోడ్‌లోని అంబేడ్కర్ విగ్రహానికి మున్సిపల్ డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్‌రావు, కార్పొరేటర్ కుమ్మరి శ్రీనివాస్ నివాళి అర్పించారు.

జూలపల్లి: మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో బీఆర్ అంబేడ్కర్ జయంతి నిర్వహించారు.

కమాన్‌పూర్: మండల కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహానికి జెడ్పీచైర్మన్ పుట్ట మధుతో పాటు దళిత సంఘాల నాయకులు నివాళి అర్పించారు.

రామగుండం: రామగుండం, అంతర్గాం మండల కేంద్రాల్లో నివాళి అర్పించారు.

సుల్తానాబాద్‌రూరల్: మండలంలోని గ్రామాల్లో అంబేడ్కర్ విగ్రహానికి నివాళి అర్పించారు.

యైటింక్లయిన్‌కాలనీ: యైటింక్లయిన్‌కాలనీ షాపింగ్ కాంప్లెక్స్ ఏరియాలోని అంబేడ్కర్ విగ్రహానికి


ముత్తారంలో..

పూలమాల వేసి నివాళి అర్పించారు.

ఓదెల: మండలంలోని కొలనూర్, ఓదెల, పొత్కపల్లి, ఉప్పరపల్లె, గుంపుల, గూడెంలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.

కాల్వశ్రీరాంపూర్: కాల్వశ్రీరాంపూర్, పెగడపల్లి, కూనారం, మల్యాల, పందిల్ల, గంగారం గ్రామాల్లో నివాళి నిర్వహించారు. కాల్వశ్రీరాంపూర్‌లో నిర్వహించిన భారీ ర్యాలీలో పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణా రావు పాల్గొన్నారు.

రామగిరి: సెంటనరీకాలనీలో కాంగ్రెస్, బీజేపీల


జూలపల్లిలో..

ఆధ్వర్యంలో, కల్వచర్లలో దళిత సంఘాల ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి నిర్వహించారు.

ముత్తారం: ముత్తారం–అడవిశ్రీరాంపూర్ చౌరస్తాలో అంబేడ్కర్ జయంతి నిర్వహించారు.

గోదావరిఖనిటౌన్: మాల మహానాడు కార్యాలయంలో నివాళి అర్పించారు.

ఫర్టిలైజర్‌సిటీ: రామగుండం ఫర్టిలైజర్స్–కెమికల్ లిమిటెడ్ కర్మాగారంలో ఆర్ఎఫ్‌సీఎల్ సైట్ ఇన్‌చార్జి సీజీఎం ఎస్.కె ఝా నివాళి అర్పించారు.

కాలుష్య కోరల్లో వీర్లపల్లి




వీర్లపల్లి గ్రామానికి ఆనుకొని ఉన్న ఆర్ఎఫ్‌సీఎల్ ప్లాంట్, సింగరేణి ఓపెన్ కాస్ట్

- ఇళ్లలోకి చేరుతున్న సింగరేణి బొగ్గు దుమ్ము
- అనారోగ్య సమస్యలతో సతమతం
- పట్టించుకోని ప్రజాప్రతినిధులు
- ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని కోరుతున్న గ్రామస్తులు

ఫెర్టిలైజర్‌సిటీ: ఒకవైపు ఓసీపీ దుమ్ము.. మరో వైపు సీహెచ్‌పీ బొగ్గు దుమ్ము. దీనికితోడు ఆర్ఎఫ్‌సీఎల్ ప్లాంట్ నుంచి అమ్మోనియా వాసన ఇంకో వైపు వీర్లపల్లి వాసులను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. వేసవికాలం కావడంతో వడగాడ్పుల వేడితోపాటు ఓబీ, బొగ్గు, ఆర్ఎఫ్‌సీఎల్ నుంచి వచ్చే శబ్దాలు అమ్మోనియా వాసనతో గ్రామస్తులు శ్వాస, చెవి, గుండె సంబంధిత వ్యాధుల బారిన పడుతున్నారు. సీహెచ్‌పీ, ఓసీపీ–3, ఓసీపీ–5 బ్లాస్టింగ్ సమయాల్లో గాలిలో దుమ్ము చేరి ఇళ్లపై పడుతోంది. దీంతో ఆరుబయట బట్టలు, గిన్నెలలో దుమ్ము చేరుతోంది. సింగరేణి విస్తరణలో సర్వస్వం కోల్పోయిన రామగుండం కార్పొరేషన్ 14వ డివిజన్‌లోని వీర్లపల్లి గ్రామస్తులు కాలుష్యం కమ్మేస్తుండడంతో గ్రామస్తులు తిప్పలు పడుతున్నారు.

వ్యాధులతో సతమతం

వీర్లపల్లి గ్రామంలో సుమారు 1200 మంది జనాభా ఉంటుంది. పరిశ్రమలు గ్రామానికి ఆనుకొని ఉండటంతో సీహెచ్‌పీ బొగ్గు దుమ్ము, ఓసీపీ మట్టి దుమ్ము, ఆర్ఎఫ్‌సీఎల్ నుంచి వచ్చే శబ్దాలు, అమ్మోనియా వాసన, వాయు కాలుష్యంతో గ్రామస్తులు అనారోగ్యాల బారిన పడుతున్నారు. ప్రతి వంద మందిలో పదిమందికి చర్మ సంబంధిత వ్యాధులు, ఊపిరితిత్తుల సమస్య, అనారోగ్య సమస్యలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సింగరేణి సీహెచ్‌పీ నుంచి వచ్చే దుమ్ముతో శ్వాస సంబంధిత వ్యాధుల బారిన పడుతున్నారు.

బొగ్గు దుమ్ము, యంత్రాల శబ్దాలతో ఇబ్బంది

ఓసీపీ నుంచి వచ్చే దుమ్ము, ఆర్ఎఫ్‌సీఎల్ ప్లాంట్ నుంచి వచ్చే శబ్దాలు అమ్మోనియా వాసనతో 50 మీటర్ల దూరంలో ఉన్న వీర్లపల్లి గ్రామస్తులు రాత్రి, పగలు నిద్రలేక ఇబ్బందులకు గురవుతున్నారు. సింగరేణి సీహెచ్‌పీ నుంచి బొగ్గు దుమ్ము గాలిలో చేరి నరకం అనుభవిస్తున్నారు. గ్రామస్తులు ఎదుర్కొంటున్న సమస్యలపై సింగరేణి, ఆర్ఎఫ్‌సీఎల్ అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదని గ్రామస్తులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. గ్రామాన్ని వెంటనే ఖాళీ చేయించి పరిహారం చెల్లించి ఉపాధి అవకాశాలు కల్పించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ఏళ్లు గడిచినా పట్టించుకోని అధికారులు..

1988లో సింగరేణి ఓసీపీ–3, సీహెచ్‌పీ ప్లాంట్ ప్రారంభమైంది. ఘతంలో ఎఫ్‌సీఎఫ్ కర్మాగారం నుండి వెలువడే దుమ్ముతో ఇబ్బంది పడేవారు. ప్లాంట్ నుండి వెలువడే విష వాయువులు, దుర్వాసనతో చర్మ, ఊపిరితిత్తుల వ్యాధులభారిన పడ్డారు. 1999లో ప్లాంట్ మూత పడడంతో కొంత ఉపశమనం లభించినట్లైంది. 2015లో తిరిగి గ్యాస్ ఆధారిత ఆర్ఎఫ్‌సీఎల్ పేరుతో తిరిగి ప్రారంభించడంతో వీరి బాధలు మొదలయ్యాయి. 23మార్చి2021న ఆర్ఎఫ్‌సిఎల్ కర్మాగారంలో ఉత్పత్తి ప్రారంభమైంది. ఉత్పత్తి ప్రారంభమైన సమయం నుండి కర్మాగారంలో సాంకేతిక సమస్యలు తలెత్తినప్పుడు కర్మాగారం నుండి ఆమ్మోనియా గ్యాస్ వెలబడడంతో పక్కనే ఉన్న వీర్లపల్లి గ్రామస్తులు ఊపిరాడక, కళ్ళు మండుతూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామంలోని కాలుష్య సమస్యపై కాలుష్య నియంత్రణ మండలి అధికారులకు ఫిర్యాదు చేసిన శాశ్వత పరిష్కారం చూపించడం లేదని తెలిపారు.

దుమ్మురాకుండా చర్యలు తీసుకోవాలి



వీర్లపల్లికి కూతవేటు దూరంలో సింగరేణి సీహెచ్‌పీ ప్లాంట్ ఉండడంతో దుమ్ము గ్రామంలోకి చేరి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. సీహెచ్‌పీ ప్లాంట్ నుంచి దుమ్ము గ్రామం వైపు రాకుండా ఉండేందుకు టార్పాలిన్, గ్రీన్ మ్యాచ్ ఏర్పాటు చేయాలి.

– మల్లికార్జున్, వీర్లపల్లి

ప్రజాప్రతినిధులను ఆశ్రయించినా..



వీర్లపల్లి చుట్టూ ఒకపక్క సింగరేణి ఓపెన్ కాస్ట్ కుప్పలు, మరోపక్క సింగరేణి సీహెచ్‌పీ, ఆర్ఎఫ్‌సీఎల్ కర్మాగారాలు ఉన్నాయి. ప్రజలు కాలుష్యంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రజాప్రతినిధులు పట్టించుకోవడంలేదు. కాలుష్య నివారణకు చర్యలు చేపట్టాలి.

– బాదె శ్రీనివాస్, వీర్లపల్లి

న్యాయవాదుల సంక్షేమానికి కృషి


మాట్లాడుతున్న ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్

గోదావరిఖనిటౌన్: రానున్న రోజుల్లో న్యాయవాదుల సంక్షేమానికి తనవంతు కృషిచేస్తానని రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ అన్నారు. ఆదివారం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గోదావరిఖని జూనియర్ సివిల్ జడ్జి కోర్టు కాంప్లెక్స్‌లో ఏర్పాటు చేసిన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి అంబేడ్కర్ చేసిన సేవలను కొనియాడారు. అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జవ్వాజి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మేయర్ బంగి అనిల్‌కుమార్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తొటం సతీశ్, సభ్యులు రాంటెంకి శ్రీనివాస్, గుజ్జేటి సత్యనారాయణ, చెలికల పద్మజ, పులిపాక ప్రవీణ్‌కుమార్, బాస అనురాధ, దామ సంతోష్, ఇరుగురాళ్ల సంతోష్, భాను కృష్ణ, మహేందర్, బల్మూరి అమరేందర్‌రావు, కిషన్‌రావు, సీహెచ్ శైలజ, సిగిరి సంజయ్‌కుమార్, జాగిరి రాజయ్య, గుర్రం నారాయణ, మేడ చక్రపాణి, ఆరె మధు, గోపాల్‌రెడ్డి, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగాన్ని అనుసరించే రాష్ట్రం సాధించుకున్నం


మాట్లాడుతున్న జెడ్పీచైర్మన్ పుట్ట మధు

రామగిరి: రాజ్యాంగాన్ని అనుసరించి రాష్ట్రాన్ని సాధించుకున్న చరిత్ర మనదేనని జెడ్పీచైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు. అంబేడ్కర్ జయంతి సందర్భంగా సెంటనరీకాలనీ మార్కెట్ చౌరస్తాలో అంబేడ్కర్ విగ్రహానికి ఆయన పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాలకు రాజ్యాధికారం వచ్చే వరకు అంబేడ్కర్ స్ఫూర్తితో ముందుకు సాగుతామని ఆయన పేర్కొన్నారు. మండల అధ్యక్షుడు శంకేశి రవీందర్, జెడ్పీటీసీ మ్యాదరబోయిన శారద, వైస్ ఎంపీపీ కాపురబోయిన శ్రీదేవి, రాష్ట్ర యువజన నాయకులు జక్కు రాకేశ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పూదరి సత్యనారాయణగౌడ్, బుర్ర శంకర్, అల్లం పద్మ, దర్ముల రాజసంపత్, గాజుల ప్రసాద్, అసం తిరుపతి, పుల్లెల కిరణ్, కొలిపాక సత్తయ్య, జాపతి శేఖర్, దేవ శ్రీనివాస్, మల్యాల మోహన్, కొండవేన ప్రభాకర్, ఇజ్జగిరి సాకేత్, అమ్ముల కృష్ణ పాల్గొన్నారు.

ప్రజాపాలన పేరుతో పోలీసు పాలన


మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే చందర్

జ్యోతినగర్: రామగుండం నియోజకవర్గంలో ప్రజాపాలన పేరుతో పోలీసు పాలన చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఆరోపించారు. ఆదివారం ఎన్టీపీసీ రామగుండం కృష్ణానగర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రామగుండం అభివృద్ధిని స్వాగతిస్తామని, ఎన్టీపీసీ మేడిపల్లి సెంటర్‌లో అక్రమ నిర్మాణాలంటూ కూల్చివేసిన చిరు వ్యాపారులకు జీవనోపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ నాయకులపై అక్రమ కేసులు పెట్టి భయాందోళనలకు గురిచేయడం మానుకోవాలన్నారు. సంబంధం లేని విషయాలపై డిప్యూటీ మేయర్‌పై కేసు నమోదు చేయించడం సబబు కాదన్నారు. చిరు వ్యాపారులకు ఎన్టీపీసీ వారసంత సమీపంలో స్థలం కేటాయించడం, సంస్థ గోడను నిర్మించడం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ అక్కడ ఉండి గోడను కూల్చివేయించడం ఓ సినిమాను తలపిస్తోందన్నారు. నాయకులకు పోలీసులతో నోటీసులు ఇప్పించడం, బైండోవర్ పేరుతో వేధింపులకు గురిచేయడం దుర్మార్గపు చర్య అని విమర్శించారు. సమావేశంలో డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్‌రావు, కార్పొరేటర్ కుమ్మరి శ్రీనివాస్, నాయకులు అచ్చె వేణు, బుర్ర శంకర్‌గౌడ్, నారాయణదాసు మారుతి, సత్తార్ తదితరులు పాల్గొన్నారు.

హామీలు అమలు చేసే వరకు పోరాడుతాం

పాలకుర్తి: అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేసే వరకు ప్రజల పక్షాన పోరాడుతామని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. ఆదివారం బసంత్‌నగర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను గెలిపించి మోసపూరిత పార్టీకి తగిన బుద్ధి చెప్పాలని ఓటర్లను కోరారు. అంతర్గాం జెడ్పీటీసీ ఆముల నారాయణ, పాలకుర్తి మండల వైస్ ఎంపీపీ ఎర్రం స్వామి, బసంత్‌నగర్ తాజా, మాజీ సర్పంచ్ కట్టికోల వేణుగోపాలరావు, పార్టీ అధికార ప్రతినిధి ముల్కల కొమురయ్య, ముత్యం సంతోష్‌గౌడ్, గద్వాల నరేశ్, జట్‌పట్ సమ్మయ్య, బండి శ్రీనివాస్, హుస్సేన్ పాల్గొన్నారు.

అణగారిన ప్రజల ఆశాజ్యోతి అంబేడ్కర్




గోదావరిఖని: ఇన్‌చార్జి జీఎం బానోతు సైదులు, యైటింక్లయిన్‌కాలనీ: నివాళి అర్పిస్తున్న ఆర్జీ–2 జీఎం

గోదావరిఖని: అణగారిన ప్రజల ఆశాజ్యోతి డాక్టర్ అంబేడ్కర్ అని ఆర్జీ–1 ఇన్‌చార్జి జీఎం బానోతు సైదులు అన్నారు. ఆదివారం అంబేడ్కర్ జయంతిని సింగరేణి ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

యైటింక్లయిన్‌కాలనీ: అంబేడ్కర్ జయంతి సందర్భంగా స్థానిక షాపింగ్ కాంప్లెక్స్ ఏరియాలో ఆర్జీ–2 ఏరియా జీఎం సూర్యనారాయణ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించి పంచశీల జెండా ఆవిష్కరించారు.

రామగిరి: అంబేడ్కర్ జయంతి వేడుకలను స్థానిక రాణిరుద్రమ దేవి స్టేడియంలోని సీఈఆర్ క్లబ్‌లో నిర్వహించారు. ఆర్జీ–3 జీఎం ఎస్.సుధాకర్‌రావు హాజరై అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం స్థానికంగా ఉన్న వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించగా విజేతలుగా నిలిచిన వారికి బహుమతి ప్రదానం చేశారు. ప్రముఖ కళాకారులు గీతాలను ఆలపించారు.


రామగిరి: నివాళి అర్పిస్తున్న జీఎం సుధాకర్‌రావు

ఫాసిస్ట్ పార్టీలకు వ్యతిరేకంగా పోరాడాలి

గోదావరిఖని: పార్లమెంట్ ఎన్నికల్లో ఫాసిస్ట్ పార్టీలకు వ్యతిరేకంగా పోరాడాలని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు కె.రమ, ప్రధాన కార్యదర్శి సూర్యం కోరారు. స్థానిక యూనియన్ కార్యాలయంలో కరీంనగర్, ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాల ఎన్నికల జనరల్ బాడీ సమావేశం ఆదివారం నిర్వహించారు. దేశంలో మోదీ ప్రభుత్వం అత్యంత ఫాసిస్ట్ పాలన కొనసాగిస్తోందన్నారు. ప్రజల మధ్య అంతరాలు సృష్టిస్తోందని విమర్శించారు. దేశ సంపదను కొద్దిమంది కార్పొరేట్ శక్తుల్లో కేంద్రీకరించేలా మోదీ ప్రభుత్వ నిర్ణయాలు ఉన్నాయని దుయ్యబట్టారు. మూడోసారి అధికారంలోకి వస్తే భారతరాజ్యాంగాన్ని సైతం మారుస్తామని బాహాటంగానే బీజేపీ నేతలు ప్రకటిస్తున్నారని పేర్కొన్నారు. మూడోసారి అధికారంలోకి వస్తే పేదల మనుగడ కష్టమన్నారు. స్వేచ్ఛాయుత వాతావరణం లేకుండా మనువాదం ముసుగులో మరింత ప్రమాదకరమైన పరిస్థితులు రాబోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. నాయకులు జూపాక శ్రీనివాస్, రామయ్య, సత్యనారాయణరెడ్డి, దేవరాజ్, రాంప్రసాద్, తోకల రమేశ్, గుమ్మడి వెంకన్న, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా పోచమ్మ బోనాలు

రామగిరి: మండలంలోని లద్నాపూర్ గ్రామంలో ఆదివారం మదున పోచమ్మ బోనాలను గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. డప్పుచప్పుల్లతో, మహిళల కోలాట నృత్యాలతో బోనాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. గతంలో సింగరేణి అధికారులు అమ్మవారి విగ్రహాన్ని ఎత్తుకెళ్లగా గ్రామస్తుల పోరాటంతో విగ్రహన్ని పునఃప్రతిష్ఠ చేశారు. అమ్మవారి శాంతికోసం గ్రామస్తులు ఊరేగింపు నిర్వహించి బోనాలు సమర్పించారు.

బ్లాస్టింగ్ పనులు నిలిపివేత

లద్నాపూర్ గ్రామస్తులు పోచమ్మ బోనాల సందర్భంగా సింగరేణి అధికారులు ఆలయ పరిసర ప్రాంతాల్లో బ్లాస్టింగ్ పనులు నిలిపివేశారు. ఆలయ ప్రాంగణంలో పనులు నిర్వహించనుండగా ఆర్అండ్ఆర్ ప్యాకేజీ వచ్చే వరకు పనులు నిర్వహించొద్దని గ్రామస్తులు కోరడంతో అధికారులు ఆలయ పరిసరాల్లో పనులు నిలిపివేశారు.


బోనాలు సమర్పిస్తున్న గ్రామస్తులు

ఓటుహక్కు వినియోగంపై అవగాహన


కళాజాత ప్రదర్శన ఇస్తున్న కళాకారులు

ఎలిగేడు: మండలంలోని శివపల్లిలో ఆదివారం సమాచార, పౌరసంబంధాల శాఖ ఆధ్వర్యంలో ఓటు హక్కు వినియోగం, ప్రాముఖ్యతపై కళాజాత ప్రదర్శన ద్వారా కళాకారులు గ్రామస్తులకు అవగాహన కల్పించారు. పరిసరాల పరిశుభ్రత, బేటీ బచావో, బేటీ పడావోపై తెలంగాణ సాంస్కృతిక సారథి కళాబృందం తమ ఆటపాటల ద్వారా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాకారులు జనగామ రాజనర్సు, ఈదునూరి పద్మ, బుర్ర శంకర్‌గౌడ్, సతేంద్ర రాజన్న, జిన్నా రమ, కస్నూరి రేణుక పాల్గొన్నారు.